సాక్షి రంగారెడ్డి
మంగళవారం । 21 । నవంబర్ । 2023



భూములు క్రమబద్ధీకరిస్తాం

మూడోసారి అధికారం చేపట్టిన వెంటనే అసైన్డ్ భూములను క్రమబద్ధీకరిస్తారని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. 10లో▸



సజావుగా సాగేలా చూడాలి

ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ ఆదేశించారు. 10లో▸



అద్దంలాంటి రోడ్లు

నందిగామ మండలంలో అద్దం లాంటి సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించామని అంజయ్య యాదవ్ అన్నారు. 10లో▸



గులాబీ స్వాగతం

బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డికి లేమూరులో గులాబీ కండువాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు



మీ భవిష్యత్‌కు.. మాది గ్యారంటీ

ప్రచారంలో భాగంగా కడ్తాల్‌లో ఓ వృద్ధురాలికి గ్యారంటీ పథకాలను వివరిస్తున్న కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



గజమాలంత అభిమానం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, దండెం సోదరులను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

న్యూస్‌రీల్

ఏఐఎఫ్‌బీ అభ్యర్థికి అస్వస్థత



నందిగామలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న విష్ణువర్ధన్‌రెడ్డి

నందిగామ: ఎన్నికల ప్రచారానికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం నందిగామలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నందిగామలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన తిరిగివెళ్తున్న క్రమంలో కారు వద్దకు వెళ్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అనుచరులు, కార్యకర్తలు వెంటనే ఆయనను షాద్‌నగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా.. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కి తరలించారు. పాలమూరు ట్రస్ట్ పేరుతో షాద్‌నగర్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన విష్ణువర్ధన్‌రెడ్డి బీజేపీ టికెట్ ఆశించారు. అయితే అధిష్టానం మరో అభ్యర్థికి అవకాశం ఇవ్వడంతో నిరాశకు గురైన ఆయన ఏఐఎఫ్‌బీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇదిలా ఉండగా గుండె సంబంధిత సమస్యతో విష్ణువర్ధన్‌రెడ్డి కింద పడిపోయినట్లు తెలిసింది.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న వరప్రసాద్‌రెడ్డి

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడిగా వెల్దండ మండలం చౌదర్‌పల్లికి చెందిన సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డిని నియమించారు. ఆమనగల్లులోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట కాంగ్రెస్ అభ్యర్థి డా.వంశీకృష్ణ చేతులమీదుగా వరప్రసాద్‌రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్

సాక్షి, రంగారెడ్డిజిల్లా: శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ (040-23238545) కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను రికార్డ్ చేస్తారన్నారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించాలని కలెక్టర్ భారతి హోలీకేరీ కోరారు.

కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్

రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూంను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోలీకేరీ సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మీడియా కేంద్రంలో రికార్డింగ్స్ను, ఎంసీఎంసీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు.

తిరస్కా'రణం'

ప్రధాన పక్షాల అభ్యర్థుల్లో నోటా గుబులు

- విజేతకు, ఓడిన అభ్యర్థికి మధ్య స్వల్ప ఓట్ల తేడా
- గత ఎన్నికల్లో రెండు స్థానాల ఫలితాలపై ప్రభావం
- గెలుపోటములను నిర్ణయించే శక్తిగా ఆవిర్భావం

సాక్షి,సిటీబ్యూరో: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పక్షాల అభ్యర్థులకు 'నోటా' గుబులు పట్టుకుంది. నువ్వా.. నేనా అనే విధంగా పోరు నెలకొన్న స్థానాల్లో ప్రతి ఒక్క ఓటు ప్రతిష్టాత్మకంగా మారింది. గతంలో బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో అవగాహన లోపంతో 'చెల్లని ఓటు' గెలుపు ఓటములపై ప్రభావం చూపగా.. తాజాగా ఈవీఎం ఓటింగ్‌లో అభ్యర్థులను తిరస్కరించే 'నోటా'తలరాతను తారుమారు చేసే అవకాశం ఉండటంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. పదేళ్ల క్రితం వరకు ఎన్నికల్లో అభ్యర్థులను తిరస్కరించే అవకాశం లేకపోవడంతో తప్పనిసరిగా ఎవరినో ఒకరిని ఎంచుకోవాల్సిన పరిస్థితి ఉండేది. పోటీచేసే అభ్యర్థులందరూ నచ్చకపోతే ఓటర్లు ఓటింగ్‌కు దూరం పాటించే వారు. కేంద్ర ఎన్నికల సంఘం 'నోటా' పేరుతో సదుపాయాన్ని అందుబాటులో తేవడంతో తిరస్కరణ ఓటింగ్ విస్తృతంగా పెరుగుతూ వస్తోంది. దీని ప్రాధాన్యం ఎంతవరకు వచ్చిందంటే క్రమంగా విజేతకు, ఓడిన అభ్యర్థికి మధ్య ఉన్న ఓట్ల వ్యత్యాసం కంటే ఎక్కువ ఓట్లు నోటాకు నమోదవుతూ వస్తున్నాయి. ఫలితంగా నోటా గెలుపోటములను నిర్ణయించే స్థాయికి చేరింది.

రెండు స్థానాలపై ప్రభావం

ఎన్నికల్లో బరిలో దిగిన అభ్యర్థులెవరూ నచ్చకపోతే ఓటర్లు 'నోటా' మీట నొక్కేయవచ్చు కానీ, కొన్ని స్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములను సైతం నోటా నిర్దేశించడం ఆందోళన కలిగిస్తోంది. గత రెండు పర్యాయాలుగా నోటా నొక్కే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ తిరస్కణతో కలిపి నోటా ఓటింగ్ పలువురు అభ్యర్థుల గెలుపు ఓటములకు కారణమైంది. నగరంతో పాటు శివారులో ఇద్దరు ముఖ్య నేతల ఓటమిలో 'నోటా' కీలక పాత్ర పోషించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల ఆధిక్యత ఓట్లు కంటే 'నోటా'కు పోలైన ఓట్లే అధికంగా ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

ప్రభావం ఇలా..

- గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట్‌లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థిగా సీనియర్ ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి ఓటమికి'నోటా' కారణమైంది. ఇక్కడ 'నోటా'కు 1,462 ఓట్లు పోలయ్యాయి. టీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ 61,558 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి 60,542 ఓట్లు లభించాయి. కిషన్‌రెడ్డి కేవలం 1,016 తేడాతో ఓడిపోయారు.
- అదేవిధంగా నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో గత ఎన్నికల్లో బీఎస్పీ పక్షాన పోటీ చేసిన మల్‌రెడ్డి రంగారెడ్డి కేవలం 376 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కూడా నోటా ప్రభావం చూపింది. నోటాకు 1,151 ఓట్లు లభించాయి. టీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 72,581 ఓట్లు సాధించి విజయం సాధించగా. మల్‌రెడ్డి 72,205 ఓట్లు సాధించి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.



పోలింగ్‌లో 4 నుంచి 7వ స్థానంలోకి..

గ్రేటర్ పరిధిలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలైన ఓటింగ్ శాతంలో నోటా నాలుగు నుంచి ఏడో స్థానం వరకు దక్కించుకుంది. మొత్తం పోలైన ఓటింగ్‌లో ప్రధాన పార్టీల తర్వాత స్థానాలు నోటాకు దక్కాయి. చిన్నా చితకా పార్టీలు స్వతంత్రులు సైతం నోటా ఓట్ల కంటే వెనకబడిపోయారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 16 నుంచి 36 మంది అభ్యర్థుల వరకు పోటీ చేశారు. గత ఎన్నికల్లో నోటాకు వచ్చిన స్థానం పరిశీలిస్తే ముషీరాబాద్, అంబర్‌పేట, సనత్‌నగర్, గోషామహల్, సికింద్రాబాద్, ఉప్పల్, శేరిలింగంపల్లిలలో నోటాకు 4వ స్థానం దక్కగా, మలక్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, కార్వాన్, చాంద్రాయణగుట్ట, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్, మహేశ్వరం అసెంబ్లీ స్థానాలు ఐదో స్థానంలో నిలిచాయి. జూబ్లీహిల్స్, చార్మినార్, బహదూర్‌పురా, కంటోన్మెంట్, రాజేంద్రనగర్ ఆరో స్థానంలో, యాకుత్‌పురా, ఇబ్రహీంపట్నంలలో నోటా ఏడో స్థానాన్ని దక్కించుకుంది. చిన్నా చితకా రాజకీయ పార్టీలతో సమానంగా ఓట్లు సాధిస్తున్న 'నోటా'ఓటింగ్ భవిష్యత్తులో అభ్యర్థులకు మరింత ఇబ్బందికర పరిస్థితులు తెచ్చే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

గత పదేళ్లుగా..

ఓటర్లకు ఇష్టం ఉన్నా.. లేకున్నా ఎవరికో ఒకరికి ఓటేసే బదులు అభ్యర్థులందరినీ తిరస్కరిస్తూ నోటాకు ఓటేసే వేసే వెసులుబాటును భారత ఎన్నికల కమిషన్ కల్పించింది. పదేళ్ల క్రితం నోటా ఓటింగ్ ప్రక్రియ అమల్లోకి వచ్చింది. ఒకవేళ ఓ నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థుల కంటే నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే.. ఆ నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. దీంతో నోటాకు ప్రాధాన్యం పెరిగింది. నోటా ఆప్షన్‌ను మన దేశంలో అక్షరాస్యులు మాత్రమే వినియోగిస్తున్నారు. ఓటింగ్‌కు హాజరు కానివారిపై ఈసీ దృష్టి సారించింది. ఎలాగైనా వారితో ఓటు వేయించాలని అవగాహన కల్పిస్తోంది.

ఈవీఎంలో 'నోటా' ఆప్షన్

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులెవరూ నచ్చకపోతే తిరస్కరణ ఓటు వేసేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో అభ్యర్థుల గుర్తులతో పాటు 'నోటా' (నన్ ఆఫ్ ది ఎబోవ్) ఆప్షన్‌ను ఏర్పాటు చేసింది. ఎవరికైనా ఓటు వేయాలంటే సదరు అభ్యర్థి గుర్తు పక్కన నొక్కితే ఓటు నమోదవుతుంది. పోటీలో ఉన్నవాళ్లెవరికీ ఓటు వేయాలని అనుకోకపోతే ఈవీఎం ఆఖర్లో 'నోటా'బటన్ నొక్కితే సదరు ఓటరు ఎవరికీ పడదు. కానీ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నమోదవుతుంది.

గ్రేటర్ పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా..

అసెంబ్లీ నియోజకవర్గం	పోలైన నోటా ఓట్లు
శేరిలింగంపలి	3637
మేడ్చల్	3402
మల్కాజిగిరి	3391
ఎల్‌బీనగర్	3085
కుత్బుల్లాపూర్	2976
ఉప్పల్	2712
మహేశ్వరం	2171
కూకట్‌పల్లి	2134
ముషీరాబాద్	1664
అంబర్‌పేట	1462
సికింద్రాబాద్	1582
కంటోన్మెంట్	1571
జూబ్లీహిల్స్	1547
పటాన్‌చెరు	1487
సనత్‌నగర్	1464
ఖైరతాబాద్	1371
బహదూర్‌పురా	1210
ఇబ్రహీంపట్నం	1151
చాంద్రాయణగుట్ట	1010
కార్వాన్	938
మలకపేట	920
యాకుత్‌పురా	799
నాంపల్లి	793
గోషామహల్	709
చార్మినార్	614



చెల్లీ నీ ఓటు నాకే..

మీర్‌పేట గాయత్రినగర్‌లో కూరగాయలు విక్రయించే మహిళను ఓటు అభ్యర్థిస్తున్న మహేశ్వరం బీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్



మామకు మద్దతుగా..

ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌లో తన మామ, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి ఓటేయాలని మహిళను అభ్యర్థిస్తున్న స్నేహారెడ్డి



మగ్గం నేస్తా.. మామకు ఓటేయండి

మంచాల మండలం చిత్తాపూర్ ప్రచారంలో భాగంగా మగ్గం నేస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్‌రెడ్డి కోడలు మౌనిక ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఓటు పడింది

- ఓటుహక్కు వినియోగించుకున్న వయోవృద్ధులు, వికలాంగులు
- ఇళ్ల వద్దకే వెళ్లి పోస్టల్ బ్యాలెట్‌ను సేకరించిన అధికారులు



కొందుర్గు: ఓటు వేసిన వృద్ధురాలికి అభినందిస్తున్న చంద్రకాంత్

కొందుర్గు: పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోలేని స్థితిలో ఉన్న ఎనభై ఏళ్ల పైబడిన వయోవృద్ధులు, వికలాంగులు ఇంటివద్ద నుంచే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొందుర్గు మండలంలో ఇలాంటి 58 మంది ఓటర్లను గుర్తించగా సోమవారం 17మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ ఆఫీసర్లు ఆంజనేయులు, సింధూ తెలిపారు. మిగతావారివి మంగళవారం సేకరిస్తామన్నారు. అదేవిధంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో 25మందిని గుర్తించగా మొదటిరోజునే అందరూ వారి ఓటుహక్కును వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్‌బాబు, సుజాత, ఫసియా తెలిపారు. ఈ ప్రక్రియను సాధారణ కేంద్ర ఎన్నికల పరిశీలకుడు చంద్రకాంత్ కృష్ణారావు పరిశీలించారు.

కేశంపేట మండలంలో..

కేశంపేట: మండలంలోని 52 మంది ఓటర్లకు గాను సోమవారం 38 మంది ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎంపీడీఓ, వ్యవసాయ అధికారి, ఇరిగేషన్ అధికారి పర్యవేక్షించారు.

'సి'విజిలేస్తున్నారు!

- సామాన్యుల చేతిలో బ్రహ్మాస్త్రం
- మద్యం, డబ్బు పంపిణీపై ఫిర్యాదుల వెల్లువ
- ఇప్పటివరకు సి-విజిల్ యాప్ ద్వారా 372 ఫిర్యాదులు
- అప్రమత్తమవుతున్న ఎన్నికల అధికారులు, పోలీసులు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తీసుకొచ్చిన సి-విజిల్ యాప్ సామాన్యుల చేతిలో బ్రహ్మాస్త్రంలా మారింది. అడ్డదారుల్లో ఎన్నికల్లో గెలుపొందేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ భావించింది. ఆ మేరకు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు సి-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడే వారి వివరాలతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బ్యానర్లు, పోస్టర్లు, నిర్దేశిత సమయం తర్వాత చేస్తున్న ప్రచారాలు, మద్యం, పంపిణీకి సంబంధించిన ఫిర్యాదుల వీడియోలను సామాన్యులు తమ స్మార్ట్ ఫోన్ల ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులతో పాటు పోలీస్, ఎక్సైజ్, ఐటీశాఖల అధికారులు వెంటనే ఆ ఘటనా స్థలానికి చేరుకుని అక్రమార్కులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లాలో సోమవారం నాటికి 372 ఫిర్యాదులు ఈ సి-విజిల్ యాప్ ద్వారా రాగా వీటిలో 208 ఫిర్యాదులను పక్కాగా గుర్తించారు. వీటిలో రెండు కేసులు మినహా మిగిలిన 98 శాతం ఫిర్యాదులను అక్కడిక్కడే పరిష్కరించారు. అధికారులకు వచ్చిన ఫిర్యాదుల్లో మెజారిటీ మద్యం పంపిణీ, నిర్దేశిత సమయం తర్వాత కూడా ప్రచారం, నగదు రవాణా, పంపిణీ వంటివి ఉన్నాయి. యాప్‌కు ఫిర్యాదు చేస్తున్న వారిలో ఆకతాయిలు కూడా లేకపోలేరు.164 ఫిర్యాదులు ఆకతాయిల నుంచి వచ్చినవే కావడం విశేషం.



'హస్తం' గుర్తుతుంచుకో..

హస్తం గుర్తుకు ఓటేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డికి హామీ ఇస్తున్న మహిళలు

క్లుప్తంగా

ఓనర్ల చెంతకు సెల్‌ఫోన్లు..!

అత్తాపూర్: మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సోమవారం వారి ఫోన్లను అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి అందజేశారు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మొబైల్ ఫోన్ల గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే బాక్స్‌పైన ఉన్న ముఖ్యమైన నంబర్లతో సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. దొంగిలించిన ఫోన్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తుంటారన్నారు. ఈ ఫోన్లను రికవరీ చేసిన క్రైమ్‌టీమ్ సిబ్బంది వెంకటరమణ, ఇంతియాజ్, అహ్మద్, అశ్విని, కృష్ణలను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

గగన్‌పహాడ్‌లో ఫ్లాగ్ మార్చ్



శంషాబాద్: ఎన్నికల్లో ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆర్‌జీఐఏ పోలీసులు సూచించారు. గగన్‌పహాడ్‌లో సోమవారం ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఏసీపీ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై సుమన్‌తో పాటు వందల సంఖ్యలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు.

అసైన్డ్ భూములు క్రమబద్ధీకరిస్తాం



మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ వాగ్దానాలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: మూడో సారి బీఆర్ఎస్ అధికారం చేపట్టిన వెంటనే సీఎం కేసీఆర్ అసైన్డ్ భూములు క్రమబద్ధీకరిస్తారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన కేసీతండా, మంతన్‌గౌరెల్లి, మాల్, నల్లవెల్లి, తమ్మలోనిగూడ తదితర గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వాగ్దానాలు నమ్మితే మోసపోతామన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమానికి అవసరమైన మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రజల ముందుంచారన్నారు.

ఎన్నికలు ముగిసిన వెంటనే అభివృద్ధి పనులు

ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుతానని.. మిగిలిన రోజుల్లో తన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంటుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి రూ.3 వేల కోట్ల నిధులు వెచ్చించానని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని చూసి ప్రముఖ పరిశ్రమలు నియోజకవర్గంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్యగౌడ్, మంతన్‌గౌరెల్లి, తమ్మలోనిగూడ సర్పంచ్‌లు విజయలక్ష్మి, కాలె సంతోష, మాల్ ఎంపీటీసీ సభ్యురాలు ఇస్రత్‌బేగం, నాయకులు యాదయ్యగౌడ్, జిల్లా రాములు, లక్ష్మీపతిగౌడ్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దండెం సోదరులు అంటేనే నమ్మకం

అబ్దుల్లాపూర్‌మెట్: కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్న దండెం సోదరులను ఆ పార్టీ నేతలు నమ్మించి మోసం చేశారని.. వారిని నమ్ముకున్న కేడర్ కోసమే వారు పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్ద అంబర్‌పేట్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో దండెం రాంరెడ్డి, ఆయన సోదరులు కౌన్సిలర్ కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి 2వేల మంది కార్యకర్తలతో కలిసి కారెక్కారు. ఈ కార్యక్రమానికి క్యామ మల్లేశ్‌తో కలిసి హాజరైన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దండెం సోదరులు డబ్బుకు అమ్ముడుబోయే వ్యక్తులు కాదని.. వారు నమ్మకానికి ప్రతీరూపమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యావతి విజయేందర్‌రెడ్డి, పాశం అర్చన దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే ఫార్మాసిటీ రద్దు



చింతపట్లలో మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతు తెలుపుతున్న మహిళలు

- సేకరించిన అసైన్డ్, పట్టా భూములు తిరిగి రైతులకే పంపిణీ చేస్తాం
- ఓంకారేశ్వరాలయ భూములపై కౌలు రైతులకు హక్కులు కల్పిస్తాం
- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: కాంగ్రెస్ గెలిస్తే ఫార్మాసిటీని రద్దు చేసి సేకరించిన అసైన్డ్, పట్టా భూములు తిరిగి రైతులకే పంపిణీ చేస్తామని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, కుర్మిద్ద, తాడిపర్తి, తమ్మలోనిగూడ, చింతపట్ల, మల్కీజ్‌గూడ, నస్దిక్ సింగారం, నందివనపర్తి, యాచారం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తోందన్నారు. ఫార్మాసిటీ భూసేకరణలోనూ అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు ఆరోపించారు. రైతుల పట్టా భూములను బలవంతంగా సేకరిస్తున్నారని, భూములు ఇవ్వని రైతుల భూ రికార్డులను ధరణి పోర్టల్‌లో టీఎస్ఐఐసీ పేరు మార్చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. టీఎస్ఐఐసీ పేరు మార్చేయడంతో రైతులకు మూడేళ్లుగా రైతుబంధు, రైతుబీమా, అత్యవసర సమయాల్లో అమ్ముకుందామన్న అవకాశం లేకుండా పోయిందని అన్నారు. రైతాంగమంతా ఆలోచించి చేతి గుర్తుపై ఓటేసి తనను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా దీవించాలన్నారు. నందివనపర్తిలోని 1,400 ఎకరాల్లోని ఓంకారేశ్వరాలయ భూములను వంద ఏళ్లగా కౌలు రైతులు సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని.. కేసీఆర్ సర్కార్ ఆ భూములను లాక్కోవాలని చూస్తోందని ఆరోపించారు. ఓంకారేశ్వరాలయ భూములను సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న కౌలు రైతులకు న్యాయం చేస్తానన్నారు.

సర్వేల్లో కాంగ్రెస్‌దే అధికారం: కోదండరెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అన్ని సర్వేల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని తెలుస్తోందని ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. ఆయా గ్రామాల్లో రోడ్ షోలో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదలకు పంట రుణమాఫీ, ఇళ్లు, స్థలాలు దక్కుతాయని అన్నారు.

కేసీఆర్ ఫాంహౌస్ పక్కన పెట్టుకోవాలి: తీన్మార్ మల్లన్న

కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేయడానికే కేసీఆర్ సర్కార్ ఏటా మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో ఫార్మాసిటీని ఏర్పాటుకు పూనుకుందని ఆరోపించారు. కేసీఆర్‌కు ప్రేమే ఉంటే ఆయన ఫాంహౌస్ పక్కన పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, దెంది రాంరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర జ్యోతి నాయక్, మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతినాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

కేంద్ర ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణారావు డాంగే

కొందుర్గు: ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సాధారణ కేంద్రం ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణారావు డాంగే అధికారులకు సూచించారు. సోమవారం ఆయన సమస్యాత్మక గ్రామాల పరిశీలనలో భాగంగా మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి, ముట్పూర్, మహదేవ్‌పూర్, కొందుర్గు, తంగెళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్ జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, ఇంద్రానగర్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు, ర్యాంపు సౌకర్యం, టాయిలెట్ తదితర వసతులు ఉన్నాయా లేదో తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో ఆయా మండలాల తహసీల్దార్లు రమేశ్‌కుమార్, విజయ్‌కుమార్, ఎంపీఓలు లాలయ్య, విజయ్ కుమార్ పాల్, ఎంఆర్ఐలు శివ, మహేందర్ సర్వేయర్ ఆంజనేయులు పాల్గొన్నారు.



కొందుర్గులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీకే డాంగే

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

మణికొండ: ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల ఏర్పాట్లను నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి టై టు లంగ్ పమేయా పరిశీలించారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, ఫర్నిచర్, గదులు, ఓటర్ల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పెరిగిన ఓటర్లకు అనుగుణంగా సౌకర్యవంతంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్‌కు వచ్చే ఓటర్లకు టాయిలెట్స్, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. నార్సింగి మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, డీఈ నరసింహరాజు, ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



నార్సింగిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి

పరిగి: తన హయాంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిగురాల్‌పల్లి, మిట్టకోడూర్, గోవిందపూర్, లక్నాపూర్, రుకుంపల్లి, బర్కత్‌పల్లి, నస్కల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్క సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దశాబ్దకాలంగా ప్రజలు పడుతున్న బాధలు తనకు తెలుసని, వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చిరుగాల్‌పల్లి వంతెన సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా అర్హులందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అందేలా చూస్తానని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు వస్తాయని అంటున్న బీఆర్ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఎక్కడ చూసినా సీఎం కేసీఆర్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అధికార పార్టీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీపీ సత్యాహరిశ్చందర్, పరిగి వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దంలాంటి రోడ్లు.. అంతర్గత కాల్వలు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జనం

- అభివృద్ధి ఘనత బీఆర్ఎస్‌దే
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ షాద్‌నగర్ అభ్యర్థి అంజయ్య యాదవ్

నందిగామ: గ్రామాల్లో అద్దం లాంటి సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు నిర్మించి పట్టణాలకు తీసిపోని విధంగా పల్లెలను తయారు చేశామని షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన మండల పరిధిలోని చర్ల అంతిరెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్లగూడ, మామిడిపల్లి, శ్రీనివాసులగూడ, ఈదులపల్లి, మోత్కులగూడ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించగా.. మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. అనంతరం ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర ఏళ్లలో సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. అన్నదాతలకు భరోసా కల్పించిన ప్రభుత్వం బీఆర్ఎస్‌దే అన్నారు. కాంగ్రెస్ పాలనలో మనకు ఒరిగిందేమీ లేదని మీ కళ్ల ముందు జరిగిన అభివృద్ధి మరింత కొనసాగాలంటే మరో సారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షురాలు కాట్న లత, పీఏసీఎస్ చైర్మన్లు అశోక్, మంజుల రెడ్డి, మాజీ చైర్మన్ విఠల్, సర్పంచులు ఉమాదేవి, స్వామి, కవిత, ఎల్లమ్మ, అశోక్, ఎంపీటీసీ మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు బేగ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమె సత్యనారాయణ, గణేష్, రఘు, కాట్న శ్రీశైలం, వీరేందర్ గౌడ్, జంగిలి కుమార్, గోవిందు శేఖర్, కాట్న శేఖర్, జెల్ల శంకరయ్య, కొండన్నగూడ సత్యం, జెగ్గ రాజేందర్, మాజీ సర్పంచ్ నీలమ్మ, ముత్యాల నర్సింహులు, పట్వారీ శ్రవన్ కుమార్, జ్ఞానేశ్వర్, రవీందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటేస్తం.. ఏమిస్తరు?

- అభ్యర్థులను బెంబేలెత్తిస్తున్న బేరసారాలు
- అనుచరుల నుంచి అపార్ట్‌మెంట్ల వరకు డిమాండ్ల చిట్టా
- ఆన్‌లైన్ చెల్లింపులు, నజరానాలు
- ఓట్ల సంఖ్య మేరకు నోట్ల పంపిణీ

సాక్షి, సిటీబ్యూరో: ఉప్పల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో అన్ని ఫ్లాట్లలో మొత్తం 33 ఓట్లు ఉన్నాయి. ఆ ఓట్ల కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు తరచూ సంప్రదిస్తూనే ఉన్నారు. దీంతో తమ అపార్ట్‌మెంట్ నిర్వహణ కోసం రూ.4 లక్షలు ఇచ్చే పార్టీకే ఓట్లు వేస్తామని చెప్పారు. ఒక ప్రధాన పార్టీ అందుకు సిద్ధమైంది. ఆ డబ్బులతో అపార్ట్‌మెంట్‌కు పెయింటింగ్ వేయించాలని భావిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒకరు చెప్పారు.

- హిమాయత్‌నగర్ ప్రాంతంలోని ఒక మధ్యతరగతి కాలనీలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌కు ప్రధాన పార్టీ 25 మద్యం సీసాలు, రూ.3 లక్షలు అందజేసినట్లు ఆ అపార్ట్‌మెంట్ నివాసి ఒకరు తెలిపారు. ఆ రూ.3లక్షలతో అపార్ట్‌మెంట్‌లో ఒక క్రీడా సౌకర్యాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. మరో రెండు, మూడు ప్రధాన పార్టీల నుంచి కూడా ఎంతో కొంత డిమాండ్ చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇలా ఉప్పల్, హిమాయత్‌నగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లోనే కాదు గ్రేటర్ అంతటా ప్రలోభాల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. కాలనీలుగా, అపార్ట్‌మెంట్‌లుగా ఓటర్లను సమావేశపరిచి డిమాండ్‌లను ఆహ్వానిస్తున్నారు.
- ఈ క్రమంలో ఓటర్ల సంఖ్యకు, అపార్ట్‌మెంట్‌ల అవసరాలకు అనుగుణంగా ఒక్కో చోట నుంచి ఒక్కో విధమైన డిమాండ్‌లు బరిలో నిలిచిన అభ్యర్థుల ముందుకు వస్తున్నాయి. కొన్నిచోట్ల ఈ డిమాండ్‌లు తలకు మించిన భారంగా ఉన్నట్లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ అభ్యర్థుల వెంట నడిచే అనుచరులు మొదలుకొని అపార్ట్‌మెంట్‌ల ప్రతినిధుల వరకు తమ డిమాండ్‌లను 'పెద్ద మొత్తం'లో పార్టీల ముందుంచుతున్నారు. ఈ డిమాండ్‌లను భర్తీ చేసే క్రమంలో అంచనాలకు మించి ఖర్చు చేయాల్సి వస్తోందని వివిధ పార్టీలకు చెందిన నాయకులు చెబుతున్నారు.

ఓట్లు ఉత్తగనే ఎందుకేస్తాం..

'అధికారం, అక్రమార్జనే లక్ష్యంగా ఎన్నికల్లో గెలిచేందుకు వాళ్లు పోటీపడుతున్నారు. అలాంటప్పుడు ఉచితంగా ఓట్లు ఎందుకు వేయాలి' జవహర్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ చోటా నాయకుడి వాదన ఇది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి శివారు ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకొన్న వందలాది కాలనీలకు అక్కడికక్కడే చోటా మోటా నాయకులు పుట్టుకొస్తున్నారు. ప్రధాన పార్టీలతో బేరాలుడుతున్నారు. ఇప్పుడు అన్ని చోట్ల ఇదో దందాగా మారింది. ప్రధాన పార్టీలకు చెందిన హేమాహేమీలను సైతం ముగ్గులోకి దించేస్తున్నారు. కాలనీలు, బస్తీల్లో ఉండే ఓటర్ల సంఖ్య మేరకు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల అనుచరులుగా చలామణి అయ్యే వ్యక్తులు కూడా కాలనీ సంఘాలకు మద్దతుగా నిలిచి అనంతరం వాటాల చొప్పున పంచుకుంటున్నట్లు నాగారం ప్రాంతానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు విస్మయం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అభ్యర్థులు కూడా ఈ నాయకులను తోసిరాజని ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. 'ఎన్నికల సంఘం చెప్పినట్లుగా అభ్యర్థులు రూ.40 లక్షలు మాత్రమే ఖర్చు చేయాల్సివస్తే నాలుగు కాలనీల ఓట్లు కూడా రాలే పరిస్థితి లేదు' అని సైనిక్‌పురికి చెందిన ఓ మహిళా సంఘం ప్రతినిధి అభిప్రాయపడ్డారు.

ఫోన్ పే ఉందా...

అపార్ట్‌మెంట్‌లు, కాలనీల్లో ప్రలోభాల పంపిణీ ఇలా ఉంటే ఓటర్లకు నేరుగా డబ్బులు వేసేందుకు ఆన్‌లైన్ యాప్‌లను విరివిగా వినియోగిస్తున్నారు. గూగుల్‌పే, ఫోన్‌పేల ద్వారా జోరుగా నగదు చేరిపోతోంది. అభ్యర్థులకు ఆయా ప్రాంతాల్లో ఉండే బలాబలాలను బట్టి ఒక్కో ఓటుకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు అందజేస్తున్నారు. నలుగురు ఓటర్లున్న ఇంటికి రూ.12వేల నుంచి రూ.18వేల వరకు చేరుతున్నట్లు సమాచారం. 'గత ఎన్నికల్లో ఇచ్చినట్లుగానే ఈ ఎన్నికల్లోనూ ఇవ్వాల్సిందే కదా. ఒకసారి లెక్క డిసైడ్ అయిందంటే ఎప్పుడైనా అదే ఉంటుంది కదా' అని రామంతాపూర్‌కు చెందిన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఒకరు అభిప్రాయపడ్డారు. సభలు, సమావేశాలు, ప్రచారంపై దృష్టి సారించిన పార్టీలు ఇప్పుడు ప్రలోభాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి. మహిళలను, కుల సంఘాలు, కాలనీ సంఘాలను విడివిడిగా ఏర్పాటు చేసి గంపగుత్తగా సంఘాలకే డబ్బులు అందజేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

COMMERCIAL

Financial Dist 25,000 sft Leased Space for Sale 6% Return. A Grade Building, Fully Furnished Must See! Loan Available, Value for Money Call: 9966557533. [HA-788003]

PLOT FOR SALE

విజయవాడ హైవేకి 4 కి.మీ దూరంలో HMDA పరిధిలో 121 గజాల ప్లాట్ 11.4 లక్షలకే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8639545438 [H-793491]

Services

మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788202]

BUSINESS SERVICE

BUSINESS OFFER

బాలశ్రీష్ట జ్యూవెల్లర్స్ బంగారం వస్తువుల ఆర్డర్‌పై చేయబడును. బంగారం పై అప్పు ఇప్పించబడును. గ్రాము 4350 రూ॥, క్రెడిట్ కార్డు స్వైప్ చేయబడును షరతులు వర్తిస్తాయి. Ph 9704517420 [H-193334]

పెట్టుబడిదారులకు సువర్ణావకాశం: మా NC ప్రాఫిట్ స్టోర్‌లో రోజుకు 1,000/- నుండి 1,00,000/- వరకు పెట్టుబడికి సెక్యూరిటీ క్రింద ల్యాండ్ రిజిస్టర్ చేసి ఇవ్వబడును మరియు ప్రతిరోజు ఆదాయం, ఆఫర్ 100 మందికే. Ph: 9491028222, 9491029222 [HA-670]

PERSONAL CARE

CHANGE OF NAME

I, UTTAM KUMAR MALIK, S/o.Phani bhusan mallick, R/o.Flat no.401,Venkatesh wara Home, Lecturers colony, Haythnagar, HydChanged my name as UTTAM MALLICK [H-793434]

I, Tahera khanam W/o Mohammed najeeb khan,R/o. H.No:17-1-375/45, Santosh Nagar, Khalander Nagar, Saidabad, Hyd-500059. Changed My Name to ZAHERA KHANAM to TAHERA KHANAM [HA-14138]

I, Praveen Gajula S/o. G.Laxmi Narsaiah, 40yrs, R/o. H.No. 9-63/3/A/6, Plot No.12, Brundavan Colony, Boduppal,Ghatkesar,Ranga Reddy Dist,TS,As per affidavit my Daughter name Changed from Kshetra Gajula to KARTHIKA GAJULA for all records purpose. [H-793494]

I, Pittala Reetha D/o Pittala Bapu Rao, D.O.B 03.12.2003, residing at Flat no 25, Block No 21, Ramarajanagar Colony, Suchitra X Road-Sec-Bad-T.S-500067, have changed my name to Pittala Divija vide affidavit dated 26.06.2017. [WB-35627]

I, Sankaramanchi Venkata Naga Sai Krishna Chaitanya S/o Sankaramanchi Rama Krishna Prasad, R/o Plot No:60, House No: 10-6-115/2, Road no: 4, Brindavan Colony, Saroornagar, Hyderbad-500035, Telangana have changed my name to Sankaramanchi Krishna Chaitanya for all future purposes. [UA-37644]

TOURS/TRAVELS

సాయిటూర్స్: కర్నాటకటూర్ DEC-8, రామేశ్వరం, కన్యాకుమారి DEC-9, మహారాష్ట్ర షిరిడి, భీమశంకర్, కొల్హాపూర్ Jan-21 గుజరాత్- ఉజ్జయిని, ద్వారక, ఓంకారేశ్వర్ 29 Jan. Ph: 9848664831 [HA-10838]

OLD AGE HOME

వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-793483]

Wanted

PFటైం డైరెక్ట్ జాబ్స్: ఇంట్లో కుర్చోని రిసెప్షనిస్ట్, టెలికాలర్లు, DTP టైపింగ్, యాంకర్లు, హెల్పర్లు, డ్రైవర్లు, కలెక్షన్ బాయ్స్, సూ॥వైజర్, మేనేజర్లు. Age: 16-72 Yrs, జీ: 15-20 K, ఫ్రీ హాస్టల్ @ 9703821343 [H-788153]

Pest Control ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. స్పాట్ జాయినింగ్. Near By Bowenpally. 8466959595 [HA-189622]

అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788849]

Urgent Req: ప్రముఖ కార్పొరేట్ కం॥లో వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్ (M/F) & (F) టెలికాలర్స్ కావలెను. నో టార్గెట్, ఫిక్స్‌డ్ సాలరీ + ఇన్సెంటివ్స్, Age: 18-30yrs, Qly: 10th- డిగ్రీ డైరెక్ట్ కంపెనీ జాబ్ సంప్ర: 7386481188 [H-788004]

ఆన్‌లైన్ టెండర్లు వేయుటకు అనుభవం గల వారు అర్జంటుగా కావలెను. (ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు Gem). జీ: 25,000 మరియు అనుభవము గల అకౌంటెంట్ కావలెను. జీ: 30,000 సంప్ర: 9701238229. [H-788482]

శాశ్వత ప్రాతిపదికన బేగంపేటలో వాలెట్ పార్కింగ్ కోసం తక్షణమే డ్రైవర్లు కావలెను. Ph: 7207796861, 9032791661 [H-12548]

ప్రముఖ ఇన్సూరెన్స్ కం॥లో పార్ట్ టైం అడ్వైజర్ కావలెను. కమీషన్ ఆధారంగా. హౌస్‌వైఫ్స్,రిటైర్డ్ వారు, చిట్స్ ఏజెంట్స్ మొదలయిన వారు సంప్ర. Age: 30-75. Call: 9849248282 [HA-189623]

రామకృష్ణ గ్రూప్ (AP&TS No-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/ పేషెంట్ల సేవక, ఇంటి/ వంటపని, బేబికేర్ 12/24 గం॥ డ్యూటీ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21వేలు, ఏజెంట్లకు 5000/- కమీషన్/ వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. Ph: 9133271122/ 9281452763 [H-793528]

Wanted Salesmen /Sales Girl Experience in Garments Shop, Soni nx Vanasthalipuram Call: 9885631245 [HA-36360]

Urgent Required for Security guards location falaknuma, Hyd. 10th Pass, 12 hrs, Sal: 17,500, Food & Uniform, ESI, PF. PH: 9989187157 [H-793492]

Need Sales Executive-4, for B to B Sales for Crystal Furnitech Pvt Ltd. India's largest furniture Manufacturer Based in Nagpur Location - Hyderabad M - 9284004175, 9922909234 [UA-281]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : జాబ్‌పై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453